# సంక్షేమ పాలన బీఆర్ఎస్‌కే సాధ్యం



కొత్తూరుకు చెందిన కాంగ్రెస్ నాయకులకు గులాబీ కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే పెద్ది

- అన్ని వర్గాలను ఆకట్టుకుంటున్న బీఆర్ఎస్ మ్యానిఫెస్టో
- తెలంగాణ పథకాలకు ప్రపంచ దేశాలు ఫిదా
- సీఎం సహకారంతో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి
- డివిజన్ ప్రజలు మరోసారి ఆశీర్వదించాలి
- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేటరూరల్, అక్టోబర్ 31: రాష్ట్రంలో సంక్షేమ పాలన బీఆర్ఎస్‌కే సాధ్యమని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నుంచి ఇటుకాలపల్లికి చెందిన 15 కుటుంబాలు పెద్ది సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరాయి. ఈ సందర్భంగా వల్లాల స్వామి, బుర్ర కొంరెల్లి, వీరస్వామి, కుమారస్వామి, శివకుమార్, అశోక్, ప్రభాకర్, స్వామి, ఈదునూరి కుమారస్వామి, దామెర స్వామి, బుర్ర రాములు, దొనికెల రమేశ్, బుర్ర శ్యామ్‌తోపాటు మరికొందరికి పెద్ది గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటున్నదన్నారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు ప్రపంచ దేశాలు ఫిదా అవుతున్నట్లు చెప్పారు. సీఎం కేసీఆర్ సహకారంతో నర్సంపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, సర్పంచ్ మండల రవీందర్, ఎంపీటీసీ భూక్యా వీరన్న, ఉప సర్పంచ్ జమాండ్ల చంద్రమౌళి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్, కార్యదర్శి దొరికెల కుమార్, క్లస్టర్ బాధ్యులు కడారి కుమారస్వామి, మచ్చిక నర్సయ్యగౌడ్, టీ రాంప్రసాద్, నాయకులు లకిడె రాజేశ్వర్‌రావు, హరీశ్, వినయ్ పాల్గొన్నారు.

### కాంగ్రెస్, బీజేపీ నుంచి 30 కుటుంబాలు

భాంజీపేటలో కాంగ్రెస్, బీజేపీకి చెందిన 30 కుటుంబాలు పెద్ది సమక్షంలో పట్టణంలో బీఆర్ఎస్‌లో చేరాయి. గ్రామానికి చెందిన ఆరెల్లి మొగిలి, దూపటి ప్రభాకర్, ఆరెల్లి బాలయ్య, ఆరెల్లి రాజేందర్, కక్కర్ల శ్రీను, ఆరెల్లి వీరస్వామి, ఆరెల్లి మల్లికార్జున్, ఆరెల్లి కుమారస్వామి, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, ఆరెల్లి సురేందర్, పెరుమాండ్ల యాదగిరి, పెరుమాండ్ల రాజన్న, బైరి భిక్షపతి, దూపటి సుమన్, పెరుమాండ్ల రమేశ్, దూపటి మధుకర్, పొగాకుల రాంబాబు, దూపటి యుగేందర్, పొగాకుల నాగరాజు, ఆరెల్లి నవీన్, చింత ప్రవీణ్, తాళ్లపెల్లి రాజు, చింత నవీన్, చింత సాంబయ్య, దూపటి బుచ్చయ్య, ఆరెల్లి శివకృష్ణ, కక్కెర్ల శివ, బైరి యశ్వంత్, ఆరెల్లి రమేశ్‌తోపాటు మరికొంత మంది బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జీలు నర్సయ్య, రాంప్రసాద్, కట్ల సుదర్శన్‌రెడ్డి, రాజన్న పాల్గొన్నారు.

### గోదావరి జలాలతో జన్మసార్థకం : పెద్ది

ఖానాపురం: పాకాలకు గోదావరి జలాలు తీసుకురావడంతో తన జన్మ సార్థకమైందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. కొత్తూరుకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పెద్ది సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఆకర్షితులై పార్టీలో స్వచ్ఛందంగా చేరుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తానన్నారు. పార్టీలో చేరిన వారిలో జాటోత్ రాజేందర్, జాటోత్ రాయుడు, బానోత్ శ్రీను, ఆంగోత్ రాజు, అజ్మీరా యాకూబ్‌తోపాటు మరో 20 మంది ఉన్నారు. అలాగే, మండలకేంద్రంలోని టేకుల తండాకు చెందిన పలువురు యువకులు ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీల చేరిన వారిలో బోడ శ్రీకాంత్, కొర్ర రాజ్‌కుమార్, భూక్యా రాజ్‌కుమార్, సంతోష్, బోడ అనిల్, అజ్మీరా రాజు, ఆంగోత్ రాజు, మాలోత్ విజేందర్, భూక్యా నరేశ్, పాలకుర్తి నాగరాజు, బోడ రాజేశ్, జర్పుల నాగన్న, భూక్యా నందతోపాటు మరో 30 మంది ఉన్నారు. కార్యక్రమంలో బత్తిని శ్రీనివాస్‌గౌడ్, బూస అశోక్, సదర్‌లాల్, బాలు, దాసరి రమేశ్, బోడ పూలు, ఉప్పు రాజు, దేవినేని వేణుకృష్ణ పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలకు ఆకర్షితులై..

దుగ్గొండి: సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల వారు బీఆర్ఎస్‌లో భారీగా చేరుతున్నారని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మహ్మదాపురం గ్రామానికి చెందిన పదిమంది కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ది సమక్షంలో పార్టీలో చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మల్లంపల్లి నాయకులు బూర హేమచంద్‌గౌడ్, బైరి లలితా రమణారెడ్డి, తడక కొమురయ్య, క్లస్టర్ ఇన్‌చార్జీలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. అలాగే, మండలంలోని పీజీతండాలో కాంగ్రెస్‌తోపాటు ఇతర పార్టీల నుంచి సుమారుగా 50 కుటుంబాలు పెద్ది సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరాయి.

### బీఆర్ఎస్‌తోనే యువతకు పెద్దపీట

నెక్కొండ: బీఆర్ఎస్ యువతకు పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే పెద్ది అన్నారు. అమీన్‌పేటకు చెందిన యూత్ సభ్యులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ యువతకు బీఆర్ఎస్ సర్కారు యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిందన్నారు. యూత్ అధ్యక్షుడు గుర్రం శ్రీధర్, చిలుపూరి మధు, వల్లె రవి, చిలుపూరి రాజు, చిలుపూరి ప్రశాంత్, కాడబోయిన ప్రశాంత్, వల్లె రాజు, చిలుపూరి సుధాకర్, రేవుల సాహిత్, రాగిరి శ్రవణ్ బీఆర్ఎస్‌లో చేరిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి కొమ్ము రమేశ్‌యాదవ్ పాల్గొన్నారు. అలాగే, చిన్నకొర్పోలుకు చెందిన ఉప సర్పంచ్ ధర్మావత్ చంద్యా జెడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

### పారిపోతున్న ప్రతిపక్షాలు

నల్లబెల్లి: బీఆర్ఎస్ ధాటికి ప్రతిపక్షాలు పారిపోతున్నామని ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. రుద్రగూడెంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 20 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ చేరాయి. పార్టీలో చేరిన వారిలో గుండెబోయిన కుమార్, ఈర్ల రామ్మూర్తి, నాగరాజు, మేరుగు రవితేజ, కొత్తగట్టు శ్రీనుతోపాటు మరికొంత మంది ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, మండల ఎన్నికల ఇన్‌చార్జి చెట్టుపెల్లి మురళీధర్‌రావు, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కోటిలింగాచారి, క్లస్టర్ ఇన్‌చార్జీలు గందె శ్రీనివాస్‌గుప్తా, ఇంగ్లి శివాజీ, అంబరగొండ రాజు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌వి చిల్లర రాజకీయాలు: పెద్ది

- పదవి కోసం హత్యలకు వెనుకాడని కాంగ్రెస్ పార్టీ
- రాష్ట్ర జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ వి.ప్రకాశ్

నర్సంపేట, అక్టోబర్ 31: కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో చిల్లర రాజకీయాలు చేస్తున్నదని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి విమర్శించారు. నర్సంపేటలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు అరాచకంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం చేయడం హేయమన్నారు. దీన్ని ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ నాయకులు దొంగాట ఆడుతున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ వి.ప్రకాశ్ మాట్లాడుతూ కాంగ్రెస్ మొదటి నుంచీ రాష్ట్రంలో హత్య రాజకీయాలు చేస్తున్నదని విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీ ఆవిర్భావానికి ముందు హత్యా ఘటనలు జరిగాయని ఆరోపించారు. రాయలసీమలో వందల హత్యలు జరిగినట్లు తెలిపారు. కాంగ్రెస్ సభ్యత, సంస్కృతి హత్యా రాజకీయాలేనని ఎద్దేవా చేశారు. 1990-91 కాలంలో తెలంగాణ ప్రాంతానికి చెందిన మర్రి చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారన్నారు. ఆ సమయంలో నెదురుమల్లి జనార్దన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కావడానికి, చెన్నారెడ్డిని గద్దె దించేందుకు కత్తులతో వందల హత్యలు చేయించారని ఆరోపించారు. కాంగ్రెస్‌లో ప్రత్యర్థులను హత్య చేయించడం ఆనవాయితీగా వస్తున్నదని ధ్వజమెత్తారు. కొత్త ప్రభాకర్ ఘటనను ఖండిస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి

నర్సంపేటరూరల్: తనను మరోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే నర్సంపేట నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం పట్టణంలోని ద్వారకపేట ఎంఏఆర్ ఫంక్షన్ హాల్‌లో నర్సంపేట పట్టణ వర్తక, వాణిజ్య, వ్యాపారుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ముఖ్య అతిథులుగా పెద్దితోపాటు తెలంగాణ రాష్ట్ర జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ వి.ప్రకాశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచిన మొదటి టర్మ్‌లోనే ఇతర పార్టీలకు సాధ్యం కాని అనేక అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. వి.ప్రకాశ్ మాట్లాడుతూ ప్రతిపక్షాల ఆర్భాటాలకు ప్రజలు తలొగ్గద్దని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, నాయకులు మనోహర్‌రెడ్డి, శ్రీనివాస్, నర్సింహారెడ్డి, కోటేశ్వర్‌రావు, మాధవ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



వ్యాపారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేందర్

# మార్కెట్ వర్గాలు ఆశీర్వదించాలి

- రూ. 4100 కోట్లతో 'తూర్పు'ను అభివృద్ధి చేశా
- వ్యాపారులు, కార్మికులు మద్దతు తెలపాలి
- మరోసారి ఎమ్మెల్యేగా గెలిస్తే సంపూర్ణ అభివృద్ధి
- ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్
- ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో విస్తృత ప్రచారం

కాశీబుగ్గ, అక్టోబర్ 31: 'వరంగల్ తూర్పు శాసన సభ్యుడిగా మీకు సేవలందించా. సీఎం కేసీఆర్ రెండోసారి అవకాశం ఇచ్చారు. ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిధిలోని వ్యాపారులు, కార్మిక వర్గాలు సంపూర్ణ మద్దతు పలికి ఆశీర్వదించాలి' అని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్ కోరారు. వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లోని మిర్చి, పత్తి, ఆపరాలు, పల్లిపసుపు యార్డులను మంగళవారం ఆయన కలియతిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం వ్యాపారుల సంఘం, చాంబర్ ప్రతినిధులు, హమాలీ, దాడువాయి, గుమస్తాలు, ఎడ్లమోత కార్మికులు, చాటకూలి మహిళా కార్మికులను కలిసి మద్దతు కోరారు. తర్వాత ఎమ్మెల్యే మాట్లాడుతూ తూర్పు ప్రజలు తనను ఎమ్మెల్యేగా గెలిపించినందుకు రూ. 4100 కోట్ల నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని ఎంతో అబివృద్ధి చేశానన్నారు. రూ. 1250 కోట్లతో వరంగల్‌లో 24 అంతస్తుల ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ దవాఖాన నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. నూతన బస్‌స్టేషన్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, కలెక్టరేట్, జిల్లాకేంద్రంలో ఏడు గురుకుల పాఠశాలలు, ప్రధాన రహదారులు, అంతర్గత రోడ్లు.. ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. గత ఎన్నికల్లో చాంబర్ వ్యాపార, వాణిజ్య, కార్మికులు ముకుమ్మడిగా తనకు మద్దతు తెలిపి గెలిపించారన్నారు. వారంతా ముక్తకంఠంతో మద్దతు తెలిపినందుకు ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలో 22 వందల డబుల్ బెడ్‌రూం ఇండ్లు, గృహలక్ష్మి పథకం, దళితబంధు, బీసీబంధు, మైనార్టీబంధు.. అన్ని వర్గాల నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు వివరించారు. వచ్చే ఎన్నికల్లో తనకు సంపూర్ణ మద్దతిచ్చి మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో చాంబర్ మాజీ అధ్యక్షుడు దిడ్డి కుమారస్వామి, గజ్జెల రామకృష్ణ, తోట నరసింహారావు, అట్ల వైకుంఠం, శంకేసి శ్రీను, కరాని రాజు, మిరిపెల్లి రాజు, చాంబర్ ప్రతినిధులు, వ్యాపారులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరికలు

గ్రేటర్ వరంగల్‌లోని 18వ డివిజన్ క్రిస్టియన్‌కాలనీలో మంగళవారం రాత్రి బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వస్కుల అజయ్, జన్ను శ్రావణ్ ఆధ్వర్యంలో 60 మంది బీజేపీ కార్యకర్తలు, పది మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బాబు, మాజీ కార్పొరేటర్ రాజేందర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# నామినేషన్ వేసేటప్పుడు అభ్యర్థులు జాగ్రత్తగా ఉండాలి

- అఫిడవిట్‌లో అన్ని కాలాలు పూరించాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పీ ప్రావీణ్య



మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

ఖిలావరంగల్, అక్టోబర్ 31: అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ వేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, అఫిడవిట్‌లో ఏ ఒక్క కాలాన్ని ఖాళీగా ఉంచొద్దని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పీ ప్రావీణ్య సూచించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ మంగళవారం ఆమె వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షించారు. సువిధ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో అభ్యర్థి నామినేషన్ వేసిన అఫిడవిట్ వివరాలు పొందుపర్చడం, పోస్టల్ బ్యాలెట్, మ్యాపింగ్ తదితర అంశాలపై ఎన్నికల సంఘం నిబంధనలను కూలకుషంగా వివరించారు. ఇంటిలిజెన్స్, ఇన్‌కం టాక్స్, కమర్షియల్ టాక్స్, రైల్వే పోలీసులు అందరి సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. జిల్లాలో 81,719 కొత్త ఎపిక్ కార్డులు రాగా, ఇప్పటికే 50 వేలకు పైగా పోస్టల్ శాఖ ద్వారా పంపిణీ చేశామన్నారు. మిగిలిన కార్డులను తక్షణమే పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. పోస్టర్ బ్యాలెట్ సర్వీస్ ఓటర్లు జిల్లాలో 519 మంది ఉన్నారన్నారు.

### ఎన్నికలకు సహకరించాలి

కాశీబుగ్గ: ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని వరంగల్ తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ భాషా కోరారు. 18వ డివిజన్‌లోని లేబర్‌కాలనీ, క్రిస్టియన్‌కాలనీలో వివిధ పార్టీలు ప్రచారం నిర్వహిస్తున్న తీరును ఆర్వోలు క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాహనాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం సూచించిన నియమ నిబంధనల మేరకే ప్రచారం చేయాలన్నారు. ఎలాంటి ఘటనలు జరుగకుండా రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు.

### పోలింగ్ అధికారులది ముఖ్య భూమిక

ఖిలావరంగల్: ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారులది ప్రధాన భూమిక అని వర్ధన్నపేట నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. బొల్లికుంట వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో 334 మంది పీవోలు, ఏపీవోలకు ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ శిబిరాన్ని ఆమె సందర్శించారు. ఎన్నికల సిబ్బందికి ఎలాంటి సందేహాలు ఉన్నా వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. విధులపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరో రెండు దఫాలుగా శిక్షణ ఉంటుందన్నారు.న పీవోలకు సెక్టార్ ఆఫీసర్లు పూర్తి సహకారం అందిస్తారన్నారు. ఈ శిక్షణ మరో రెండు రోజులపాటు కొనసాగుతుందన్నారు.